# తెలుగు విభాగం

# వార్షిక నివేదిక 2023-2024

2023 24 విద్యా సంవత్సరంకు గాను తెలుగు విభాగం తరపున నిర్వహించిన పాఠ్య, సహపాఠ్య కార్యక్రమాల నివేదిక

**పాఠ్య ప్రణాళిక:**

డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు 'బ్రిడ్జ్ కోర్స్ 'బోధన చేసాము. తెలుగుభాష ప్రాథమిక అంశాలు, వ్యాకరణ అంశాలను బోధించాము. ప్రిటెస్ట్ మరియు పోస్ట్ టెస్టు నిర్వహించాము.

డిగ్రీ మొదటి, రెండవ మరియు మూడవ సంవత్సరం పాఠ్యపుస్తకాలు, బోధన అంశాలలో ఎలాంటి మార్పులేని కారణంగా పాఠ్యప్రణాళికలను సంసిద్ధం చేసుకున్నాము.

మూడవ సంవత్సరములో ప్రణాళికలో భాగంగా విద్యార్థులచే ప్రతీ తరగతి నుండి ఒక్కో అంశంపై ప్రాజెక్టు వర్క్ చేయించి వాటిని సంకలన రూపంలో స్పైరల్ బైండింగ్ చేయించాము.

బోధించిన అంశాలను విద్యార్థులే స్వయంగా నోట్స్ తయారు చేసుకునే విధంగా చేసి వాటికి మార్కులను కేటాయించడం జరిగింది. అద్దంలో వారి హావభావాలను చూసుకుంటూ పాఠ్యాంశ విషయాలను చెప్పించాము. Flipped క్లాస్ (తారుమారు తరగతి)లో విద్యార్థులచే పాఠ్యాంశాలను బోధించడం జరిగింది.










## బోధనాభ్యసన పద్ధతులు :

*చర్చ పద్ధతి

*కథాకథన పద్ధతి

*ప్రశ్నోత్తర పద్ధతి

* ప్రాజెక్టు పద్ధతి

*తారుమారు తరగతి పద్ధతి

*ఉపన్యాస పద్ధతి

*సెమినార్ క్లాసెస్

*పాఠ్యాంశాల ppt ల తయారీతో బోధన

*వీడియోల తయారీ.

## సహ పాఠ్య కార్యక్రమాలు:

*22-7-2023న  ‘దాశరథి జయంతి’ వేడుకలను నిర్వహించాము. దాశరథి రచనల గురించి, వ్యక్తిత్వం గురించి, తెలంగాణ తొలిదశ ఉద్యమంలో పాల్గొన్న తీరు గురించి, విద్యార్థినులు, డా. అసిరెడ్డి లక్ష్మి (తెలుగు అధ్యాపకులు) ఉపన్యసించారు.’ శరధి-దాశరథి’ అనే కవితను డా.శ్రీ భాష్యం అనురాధ గారు వినిపించారు.



*13-8-2023 నుండి 15-8-2023 వరకు  ‘స్వాతంత్ర్య దినోత్సవ దశాబ్ది ఉత్సవాలు’ జరిగాయి. దీనిలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, కవితలు, ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు తెలుగు విభాగము నగదు పురస్కారం అందజేశారు.తెలంగాణ  ప్రభుత్వము ‘మేడ్చల్ కలెక్టరేట్’లో జరిగిన ‘కవితా సమ్మేళనం’లో తెలుగు అధ్యాపకులు డా.శ్రీభాష్యం అనూరాధ కవితా పఠనం చేసి, ప్రశంసాపత్రం &నగదు పురస్కారం అందుకున్నారు.







* ‘పర్యావరణ కథల పోటీలు 2023’ బాల చెలిమి వారు నిర్వహించారు. దీనిలో మా కళాశాల విద్యార్థినులు P.అశ్విని (NDZC3);S.ప్రత్యుష (BZC3);K.శిరీష (BZC2) వ్రాసిన కథలు ఎంపికయ్యాయి. వీరిని గౌరవ సెక్రెటరీ ‘శ్రీ రోనాల్డ్ రాజ్’ గారు అభినందించారు.



* సెప్టెంబర్5,2023న సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని కళాశాలలో విద్యార్థుల ‘స్వపరిపాలన దినోత్సవం’ నిర్వహించి, అధ్యాపకులను గౌరవించారు.

RCO ఆఫీసులో కళాశాల స్థాయిలో ఉత్తమ అధ్యాపకుని ఎంపిక చేసి, సత్కరించారు. మహేంద్ర హిల్స్ కళాశాల నుండి డా. శ్రీభాష్యం అనురాధ (HOD, తెలుగు విభాగం) గారు ‘ఉత్తమ అధ్యాపకురాలి’గా ఎంపికై సత్కారం పొందారు.




*’Y8 యుట్యూబ్ ఛానల్ ‘వారి ప్రత్యక్ష ప్రసారంలో ఎస్.లావణ్య (NDZC3) విద్యార్థిని రచించి, గానం చేసిన “పాఠశాల మది కొచ్చెనా...గురుకుల గురువులు గుర్తొచ్చెనా”.. అంటూ ఆలపించిన పాట ప్రసారం అయ్యింది.




*9-9-2023న  ‘తెలంగాణ భాషాదినోత్సవాన్ని’’ ఘనంగా జరుపుకున్నాము. గౌరవఅతిథిగా గురుకుల సంస్థ జాయింట్ సెక్రెటరీ డా.జి నిరుప గారు,  ప్రధాన వక్తగా డాక్టర్ బో లిగద్దె అనిల్ కుమార్ గారు పాల్గొన్నారు. ‘తెలుగు భాష -విజ్ఞాన శాస్త్రము మధ్య గల సంబంధము’ అనే అంశంపై ఉపన్యసించారు.

విద్యార్థులు కవి సమ్మేళనము, నాటకము, నృత్యప్రదర్శన చేశారు. కళాశాల సమాచారాన్ని ‘ముచ్చట్లు’ వినిపించింది లావణ్య.” భావలోగిలి”విద్యార్థినుల రచనలతో కూడిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.


































## 'భావలోగిలి' పుస్తకావిష్కరణ చేసిన డాక్టర్ జి నిరూప



జనసేన ప్రతినిధి ఘట్కేసర్ సెప్టెంబర్ 9:తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల మహేంద్ర హిల్స్ నందు ' తెలంగాణ భాషా. దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా గురుకుల సంస్థ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ జి నిరూప.ప్రధాన వక్తగా డాక్టర్ బోలిగద్దె అనిల్ కుమార్ తో కలిసి పుస్తక ఆవిష్కరణ చేశారు. వారు మాట్లాడుతూ తెలుగుభాష -విజ్ఞాన శాస్త్రము గల సంబంధము, భాషా ప్రాముఖ్యతను, తెలంగాణ భాష, యాసకై కాళోజీ చేసిన సేవను గూర్చి విద్యార్థులకు వీరు వివరించారు. విద్యార్థినులు కవి సమ్మేళనము, నాటిక, నృత్య ప్రదర్శన చేశారు. కళాశాల సమాచారాన్ని అందించే ముచ్చట్లు. అందర్నీ ఆకర్షించాయి. కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయలక్ష్మి అధ్యాపక బృందం విద్యార్థులకు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ భాష్యం అనూరాధ. డాక్టర్ అసిరెడ్డి. లక్ష్మి, కె.రాధిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు శాఖ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

***18-9-2023న మన సంస్కృతి సాంప్రదాయాల వారధులు పండుగలు. సర్వమానవాళి సమ్మేళనముగా 'వినాయక చవితి సంబరాల'ను జరుపుకున్నాము. అందరూ కలిసికట్టుగా సంబరాలు అంబరాన్ని అంటే విధంగా జరిగాయి.**



*6-10-2023 న  'వంశీఆర్ట్ థియేటర్స్& దేవులపల్లి కృష్ణశాస్త్రి ఫౌండేషన్' సంయుక్త ఆధ్వర్యంలో 102 మంది ప్రపంచ రచయితల వ్యాస కదంబం "నవ వ్యాస మాలిక( ISBN కలిగిన )"పుస్తకంలో తెలుగు అధ్యాపకురాలు డా.శ్రీభాష్యం అనూరాధ (పురోగమనం); విద్యార్థినులు జి.అశ్విని (పువ్వులోని మకరందం ప్రేమ); బి.ప్రత్యూష (అప్పుడు, ఇప్పుడు ప్రేమపెళ్లి);సి.హెచ్.లయ(లలిత కళలు) వ్యాసాలు ప్రచురితమయ్యాయి.



*12-10-2023న  మన సాంప్రదాయాన్ని పరిచయం చేసి వాటి మనుగడను భవితకు తెలిపే విధంగా బతుకమ్మలను పేర్చి, అందరి విద్యార్థులతో కలిసి, అందరం బతుకమ్మ ఆటను ఆడుకున్నాము. కూరగాయల బతుకమ్మ, జంతువుల చిత్రపటాలతో, ఆకులు, పూలతో - రకరకాల సృజనాత్మక బతుకమ్మలను తయారుచేసి ఆడాము. విద్యార్థులు వ్రాసిన పాటలతో "భావబతకమ్మ" పుస్తకాన్ని ఆవిష్కరించాము.








*4-11-2023&5-11-2023న  యువతరాన్ని సాహితీ సృజన వైపు ప్రోత్సహించే లక్ష్యంతో, నవంబర్ 4, 5 తేదీలలో తెలంగాణ సారస్వత పరిషత్తు, హైదరాబాదులో ‘ యువ రచయిత్రుల సమ్మేళనం’ నిర్వహించారు. దీనిలో 22 మంది మన కళాశాల విద్యార్థులు, తెలుగువిభాగము ముగ్గురు అధ్యాపకులము  పాల్గొని, ప్రశంసాపత్రాలు పొందాము.




*15-11-2023న' బాలల దినోత్సవ' వేడుకను అధ్యాపకుల భాగస్వామ్యంతో జరిగింది. విద్యార్థినులను ఆహ్లాదపరచడానికి డా.S.అనురాధ గారు రచించి, అధ్యాపకులు అందరూ కలిసి నాటిక ప్రదర్శన చేశారు. ప్రిన్సిపల్ గారి అధ్యక్షతన సాగిన ఈ కార్యక్రమంలో, అధ్యాపకులు ఆటలు కూడా ఆడారు.




*28-11-2023న  'శ్రీరామాయణం శరణాగతి శాస్త్రం' టిటిడి మరియు పద్మావతి డిగ్రీ కళాశాల మరియు సింగపూర్ తెలుగు సమాజం వారి ఆధ్వర్యంలో "అంతర్జాతీయ అంతర్జాల సదస్సు"లో డా.శ్రీభాష్యం అనూరాధ

మరియు కె రాధిక (తెలుగు విభాగము),విద్యార్థినులు జి.నందిని; బి.హరిత; జె. శ్రీవాణి; వైష్ణవి; బి.సంగీత (ఎం.బి.జెడ్.సి మొదటి సంవత్సరం) పాల్గొని, ప్రశంసా పత్రాలను పొందారు.




*21-2-2024న  'అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం' తెలుగు శాఖ నిర్వహించి, మన సంస్కృతిని తెలిపారు. తెలుగుభాష గొప్పతనాన్ని గురించి డా.లక్ష్మీ అసిరెడ్డి, విద్యార్థినులు మాట్లాడారు. డా.బి.వెంకటేశ్వర్లు (ప్రిన్సిపల్- బుద్వేల్ కళాశాల) గారిని గౌరవ అతిథిగా ఆహ్వానించి, సన్మానించారు.





*3-3-2024న  తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహించిన "యువ కవయిత్రులకు కవిత్వ అధ్యయన శిబిరం"లో డా.లక్ష్మీ అసిరెడ్డి (అధ్యాపకులు) మరియు 13 మంది విద్యార్థులు పాల్గొని,వస్తువు, శిల్ప నిర్మాణము, శైలి, శీర్షిక, కవితాపరిధి మొదలగు అంశాల గురించి అధ్యయనం చేసారు. అప్పటికప్పుడు వారిచ్చిన అంశాలపై కవితలు రాసి ప్రశంసలు& పుస్తకాలను బహుమతిగా పొందారు.



*7-3-2024న  తెలుగు విభాగ పక్షాన “అంతర్జాతీయ మహిళా దినోత్సవ” కార్యక్రమం కళాశాల ఆడిటోరియంలో నిర్వహించాము. గౌరవ అతిథిగా “దర్భశయనం శ్రీనివాసాచార్య “మరియు రచయిత్రి “మెర్సీ మార్గరెట్” గారు వచ్చి, విద్యార్థినులు లక్ష్యాలు ఎలా ఏర్పాటు చేసుకోవాలి ;స్త్రీ సాధికారత మొదలగు అంశాలను గూర్చి తెలిపారు.







*5-4-2024న  దక్కన్ ప్రెస్ విద్యానగర్ లో ‘బాల చెలిమి’ పిల్లల మాసపత్రిక నిర్వహించిన పర్యావరణ కథల పోటీ విజేతలైన మన విద్యార్థినులను ‘శ్రీ వేదకుమార్ మణికొండ’ గారు ప్రశంసా పత్రాలతో సన్మానించారు.




*10-4-2024న ' క్రోధి ఉగాది' సంబరాలను కళాశాలలో ఆనందంగా జరుపుకున్నాము. కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయలక్ష్మి గారి అధ్యక్షతన విద్యార్థుల "కవి సమ్మేళనం" నిర్వహించాము(14 మంది విద్యార్థినులు). ఉగాది రుచులను తెలుపుతూ 'వైష్ణవి'చక్కని పాట వినిపించింది.

*30-5-2024న :29&30తేదీలలో తెలంగాణ సారస్వత పరిషత్తులో రెండు రోజుల "బాలసాహిత్య సమ్మేళనం" జరిగింది." బడిలో తెలుగు భాష; బాల సాహిత్యం- పత్రికలు; కథ చెప్పే కళ "మొదలగు అంశాలపై అనుభవజ్ఞులతో చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో డా.శ్రీభాష్యం అనూరాధ (తెలుగు అధ్యాపకులు) పాల్గొని, ప్రశంసాపత్రాన్ని పొందారు.











*** నమస్తే తెలంగాణ, నేటినిజం, బహుళ, అక్షరాల తోవ మొదలగు పత్రికలలో తెలుగుఅధ్యాపకుల మరియు విద్యార్థినుల రచనలు ప్రచురించబడ్డాయి.**



కవిత

## వర్ధిల్లు తెలంగాణ


డా. శ్రీభాష్యంఅనూరాధ
మహేంద్రహిల్స్ 8790325502

భరత భూమి యందు
భవ్యమైనది తెలంగాణ
పోరాట బాటలో
దీక్షబెన్నో చేపట్టి
ఆత్మవిశ్వాసాన్ని ఆయుధంగా మలచి
అమరవీరుల ప్రాణాల త్యాగాలు
పోరాడి గెలిచినదే
మన వీర తెలంగాణ
పాల పిట్టల కూతలు
బతుకమ్మ ఆటలు
జానపదుల గేయాలు
పల్లె పాటలు
జనం హోరెత్తించి
స్వేచ్ఛా బావుటాలను
ఎగురవేసినదే.. పల్లె తెలంగాణ
పుడమి తల్లికి పచ్చని చీర కట్టి
పైరగాలులలో పులకరింప జేసి
నలువైపుల పచ్చదనం పంచిందే హరిత తెలంగాణ
నిండిన తటాకాలతో
ఆనకట్టల అందాలు
గోదారి కృష్ణ మంజీర మానేరు
పరవళ్లు తొక్కేది
నా జలతెలంగాణ
భూమిపుత్రునికి భుక్తినొసగి
దాన్యాల రాసులు గాదెలు నింపగ
అందరికీ అన్నం పెట్టే అన్నపూర్ణ తెలంగాణ
చిదిమిన, చెదిరిన బతుకులకు
భరోసానిస్తూ
ఆపన్నులకు అభయ హస్తాన్ని అందించి
హర్షపథాన నడిపించేది
నా పథకాలతెలంగాణ
రామప్ప అందాలు రాజ్యమేల
యాదాద్రికి సోయగాలు అద్దగా
దివ్యక్షేత్రాలు పూర్వవైభవాలతో
భక్తులందరికీ ముక్తిని ప్రసాదించే
దివ్య తెలంగాణ
సాంకేతిక వెలుగులు
భాగ్యనగర సౌభాగ్యం నిండగా
యువతకు కొలువులు కలిపించే
భవ్య తెలంగాణ
పల్లె పల్లెలో వెలుగుల కాంతులు ప్రసరింప
బాలబాలికల లో విజ్ఞాన జ్యోతిని వెలిగించి
విద్యాకుసుమాలు పూయించి
విజ్ఞాన దీపాలు వెలిగించే
జ్ఞాన తెలంగాణ
మేధస్సులను రంజింప
కలాలు గళాలై వినిపింప
సాహితీ సౌరభాలు పరిఢవిల్లగ
అక్షర రూపాలు కొత్తపొత్తాలుగ మారి
కోటి రతనాల వీణలు మీటి
వాటికి విలువల వలువలు తొడిగినదే
నా సాహితీ తెలంగాణ
నలుగురికి ఆదర్శంగా నలుదిశలా కీర్తిగాంచె
సాహితీ వేదికలు నిండి
కవులు తమ కలాలతో
పూర్ణకుంభానికి నగిషీలు చెక్క
తెలంగాణ తల్లిహృది పులకరించె
ఈ ఆవిర్భావరోజున
మనమంతా ఆకాంక్షిద్దాం
వర్ధిల్లు తెలంగాణ చిరకాలం వర్ధిల్లు

బహుళ అంతర్జాతీయ అంతర్జాల మహిళా పత్రిక https://www.bahulabyjwalitha.com జనవరి - మార్చి 2023 91



## నాన్న బొమ్మ



నమస్తే తెలంగాణ

www.ntnews.com

# రామాయణంలో స్త్రీ పాత్రల ఔచిత్యం

రామాయణ, భారత, భాగవతాలు భారతీయులకు పవిత్ర గ్రంథాలు. భారత సాహిత్యానికే అవి పట్టుకొమ్మలు. భారతీయ జీవన విధానానికి దర్పణాలు. మానవ జీవన విధాన రూపకల్పనకు చక్కగా ఉపకరించే సమున్నత సాధనాలు.

ఆదర్శ మానవ జీవితానికి దారిచూపే కరదీపిక రామాయణం. మూడు కుటుంబ జీవితాలను మన ముందుంచి, ఏది ఉత్తమ జీవితమో చెప్పి, కుటుంబ బాంధవ్యాలను ఉదాహరణగా నిర్వచించి, ఎవరితో ఎలా మసలుకోవాలో సున్నితంగా సూచించే కావ్యం ఇది. అందుకే రామాయణానికి వైశిష్ట్యం కల్పించి, ఆరాధించారు.

డాక్టర్ శ్రీభాష్యం అనురాధ
87903 25502

29/04/2024 | Hyderabad Main | Page : 04
Source : https://epaper.ntnews.com/

PG తరగతులు :

ఆసక్తి గల ఏడుగురు విద్యార్థులతో పాటు, తృతీయ సంవత్సరం చదివే విద్యార్థులకు తెలుగు శాఖ తరగతులను నిర్వహించడం అయినది. ఐదుగురు విద్యార్థినులు ఓయూ మరియు సెంట్రల్ విశ్వవిద్యాలయం నిర్వహించే ఎంట్రన్స్ ప్రవేశ పరీక్షను తెలుగులో రాశారు.

ఫలితాలు :

*మొదటి సంవత్సరం విద్యార్థినులు 100%

*రెండవ సంవత్సరం విద్యార్థినులు 100%

*మూడవ సంవత్సరం విద్యార్థినులు 97.8 %

పుస్తకప్రచురణలు :

*"భావలోగిలి" విద్యార్థినుల సృజనాత్మక రచనల పుస్తకం.

*"తనబ్బి"డా.శ్రీభాష్యం అనూరాధ (అధ్యాపకురాలు).


*"చీకటి గది" బండి ప్రత్యూష -కవితా సంకలనం.


*"మాటల దరువు" సంగీ లావణ్య -కవితలు &పాటలు.


*"ముగ్గురి ముచ్చట్లు" మమత, E.శ్రావణి,P.అశ్విని -కవితలు, కథలు.

"భావ బతకమ్మ" (అముద్రితం )విద్యార్థినుల బతకమ్మ పాటలు.


-5అంశాలపై ప్రాజెక్టులు చేయించి పుస్తక రూపంలో పొందుపరచడం.
















## భవిష్యత్ కార్యాచరణ:

* నూతన ప్రణాళికలు సాహిత్యాభివృద్ధికి పెంపొందించే పలుకార్యక్రమాలను రూపొందించుట.

* ప్రాజెక్టులను చేయిస్తూ పరిశోధన అభిలాషను పెంపొందించుట.

* మౌఖిక, లిఖిత నైపుణ్యాలను పెంపొందించుటకు అభ్యాస ప్రక్రియ ద్వారా దోషాలను కలుగకుండా సరిచేయటం.

* విద్యార్థులకు బోధన అంశాలలో నైతిక విలువలతో బోధించి, ఉత్తములుగా తీర్చిదిద్దడం.

* విద్యార్థుల రచనా వ్యాసంగం పెంపొందించడం. వారిచే రచించిన వాటిని పుస్తక రూపం తేవడం.



**తెలుగు విభాగం**

**డా.శ్రీభాష్యం అనూరాధ (HOD)**

**డా.లక్ష్మి అసిరెడ్డి**

**K.రాధిక**